# ద్వితీయోపదేశ కాండము 15వ అధ్యాయము

## అప్పిచ్చిన అప్పులవాడు విడుదల ఇయ్యవలెను.

1 ఏడవ సంవత్సరాంతమున విడుదల ఇయ్యవలెను. ఆ గడువురీతి యేదనగా 2 తన పొరుగువానికి అప్పిచ్చిన ప్రతి అప్పుల వాడు దానికి గడువు ఇయ్యవలెను. అది యెహోవాకు గడువు అనబడును గనుక అప్పిచ్చినవాడు తన పొరుగువానినైనను తన సహోదరునినైనను నిర్బంధింపకూడదు. 3 అన్యుని నిర్బంధింపవచ్చును గాని నీ సహోదరుని యొద్దనున్న దానిని విడిచిపెట్టవలెను. 4 నీవు స్వాధీనపరచుకొనునట్లు నీ దేవుడైన యెహోవా నీకు స్వాస్థ్యముగా ఇచ్చుచున్న దేశములో యెహోవా నిన్ను నిశ్చయముగా ఆశీర్వదించును. 5 కావున నేడు నేను నీకాజ్ఞాపించుచున్న యీ ఆజ్ఞలనన్నిటిని అనుసరించి నడుచుకొనుటకు నీ దేవుడైన యెహోవా మాటను జాగ్రత్తగా వినినయెడల మీలో బీదలు ఉండనే ఉండరు. 6 ఏలయనగా నీ దేవుడైన యెహోవా నీతో చెప్పియున్నట్లు నిన్ను ఆశీర్వదించును గనుక నీవు అనేక జనములకు అప్పిచ్చెదవుగాని అప్పుచేయవు; అనేక జనములను ఏలుదువుగాని వారు నిన్ను ఏలరు. 7 నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశమందు నీ పురములలో ఎక్కడైనను నీ సహోదరులలో ఒక బీదవాడు ఉండిన యెడల బీదవాడైన నీ సహోదరుని కరుణింపకుండ నీ హృదయమును కఠినపరచుకొనకూడదు. 8 నీ చెయ్యి ముడుచుకొనక వానికొరకు అవశ్యముగా చెయ్యి చాచి, వాని అక్కరచొప్పున ఆ యక్కరకు చాలినంత అవశ్యముగా వానికి అప్పియ్యవలెను. 9 విడుదల సంవత్సరమైన యేడవ సంవత్సరము సమీపమైనదని చెడ్డతలంపు నీ మనస్సులో పుట్టకయుండునట్లు జాగ్రత్తపడుము. బీదవాడైన నీ సహోదరుని యెడల కటాక్షము చూపక నీవువానికేమియుఇయ్యక పోయినయెడల వాడొక వేళ నిన్నుగూర్చి యెహోవాకు మొఱపెట్టును;అది నీకు పాపమగును. 10 నీవు నిశ్చయముగా వానికియ్యవలెను. వాని కిచ్చినందుకు మనస్సులో విచారపడకూడదు. ఇందువలన నీ దేవుడైన యెహోవా నీ కార్యములన్నిటిలోను నీవు చేయు ప్రయత్నములన్నిటిలోను నిన్ను ఆశీర్వదించును. 11 బీదలు దేశములో ఉండకమానరు. అందుచేత నేను – నీ దేశములోనున్న నీ సహోదరులకు దీనులకును బీదలకును ఆవశ్యముగా నీ చెయ్యి చాపవలెనని నీ కాజ్ఞాపించుచున్నాను.

**Deuteronomy 15** ***The year of release.*** 15:1 At the end of *every* seven years thou shalt make a release. 15:2 And this *is* the manner of the release: Every creditor that lendeth *ought* unto his neighbour shall release *it;* he shall not exact *it* of his neighbour, or of his brother; because it is called the LORD'S release. 15:3 Of a foreigner thou mayest exact *it again:* but *that* which is thine with thy brother thine hand shall release; 15:4 Save when there shall be no poor among you; for the LORD shall greatly bless thee in the land which the LORD thy God giveth thee *for* an inheritance to possess it: 15:5 Only if thou carefully hearken unto the voice of the LORD thy God, to observe to do all these commandments which I command thee this day. 15:6 For the LORD thy God blesseth thee, as he promised thee: and thou shalt lend unto many nations, but thou shalt not borrow; and thou shalt reign over many nations,but they shall not reign over thee. 15:7 If there be among you a poor man of one of thy brethren within any of thy gates in thy land which the LORD thy God giveth thee, thou shalt not harden thine heart, nor shut thine hand from thy poor brother: 15:8 But thou shalt open thine hand wide unto him, and shalt surely lend him sufficient for his need, *in that* which he wanteth. 15:9 Beware that there be not a thought in thy wicked heart, saying, The seventh year, the year of release, is at hand; and thine eye be evil against thy poor brother, and thou givest him nought; and he cry unto the LORD against thee, and it be sin unto thee. 15:10 Thou shalt surely give him, and thine heart shall not be grieved when thou givest unto him: because that for this thing the LORD thy God shall bless thee in all thy works, and in all that thou puttest thine hand unto. 15:11 For the poor shall never cease out of the land: therefore I command thee, saying, Thou shalt open thine hand wide unto thy brother, to thy poor, and to thy needy, in thy land.

## దాస్యముచేసినవాని విడిపించి పంపివేయవలెను

12 నీ సహోదరులలో హెబ్రీయుడేగాని హెబ్రీయురాలేగాని నీకు అమ్మబడి ఆరు సంవత్సరములు నీకు దాస్యము చేసినయెడల ఏడవ సంవత్సరమున వాని విడిపించి నీ యొద్దనుండి పంపివేయ వలెను. 13 అయితే వాని విడిపించి నీ యొద్దనుండి పంపి వేయు నప్పుడు నీవు వట్టి చేతులతో వాని పంపి వేయ కూడదు. 14 నీవు ఐగుప్తుదేశములో దాసుడవైయున్నప్పుడు నీ దేవుడైన యెహోవా నిన్ను విమోచించెనని జ్ఞాపకముచేసికొని, నీ మందలోను నీ కళ్లములోను నీ ద్రాక్షగానుగలోను కొంత అవశ్యముగా వాని కియ్యవలెను. నీ దేవు డైన యెహోవా నిన్ను ఆశీర్వదించి నీ కనుగ్రహించిన దానిలో కొంత వానికియ్యవలెను. 15 ఆ హేతువుచేతను నేను ఈ సంగతి నేడు నీ కాజ్ఞాపించియున్నాను. 16 అయితే నీ యొద్దవానికి మేలు కలిగినందున – నిన్నును నీ యింటివారని ప్రేమించుచున్నాను గనుక నేను నీ యొద్దనుండి వెళ్లిపోనని అతడు నీతో చెప్పినయెడల 17 నీవు కదురును పట్టుకొని, తలుపులోనికి దిగునట్లుగా వాని చెవికి దానిని గుచ్చవలెను. ఆ తరువాత అతడు నిత్యము నీకు దాసుడై యుండును. ఆలాగుననే నీవు నీ దాసికిని చేయవలెను. 18 వానిని స్వతంత్రునిగా పోనిచ్చుట కష్టమని నీవు అనుకొనకూడదు. ఏలయనగా వాడు ఆరు సంవత్సరములు నీకు దాస్యము చేసినందున జీతగానికి రావలసిన

రెండు జీతముల లాభము నీకు కలిగెను. అలాగైతే నీ దేవుడైన యెహోవా నీకు చేయువాటన్నిటి విషయములో నిన్ను ఆశీర్వదించును.

***Concerning the release of servants.*** 15:12 *And* if thy brother, an Hebrew man, or an Hebrew woman, be sold unto thee, and serve thee six years; then in the seventh year thou shalt let him go free from thee. 15:13 And when thou sendest him out free from thee, thou shalt not let him go away empty: 15:14 Thou shalt furnish him liberally out of thy flock, and out of thy floor, and out of thy winepress: *of that* wherewith the LORD thy God hath blessed thee thou shalt give unto him. 15:15 And thou shalt remember that thou wast a bondman in the land of Egypt, and the LORD thy God redeemed thee: therefore I command thee this thing to day. 15:16 And it shall be, if he say unto thee, I will not go away from thee; because he loveth thee and thine house, because he is well with thee; 15:17 Then thou shalt take an aul, and thrust *it* through his ear unto the door, and he shall be thy servant for ever. And also unto thy maidservant thou shalt do likewise. 15:18 It shall not seem hard unto thee, when thou sendest him away free from thee; for he hath been worth a double hired servant *to thee,* in serving thee six years: and the LORD thy God shall bless thee in all that thou doest.

## తొలిచూలు ప్రతి మగదానిని యెహోవాకు ప్రతిష్ఠింపవలెను

19 నీ గోవులలోనేమి నీ గొఱ్ఱె మేకలలోనేమి తొలిచూలు ప్రతి మగదానిని నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠింపవలెను. నీ కోడెలలో
తొలిచూలు దానితో పనిచేయకూడదు. నీ గొఱ్ఱెమేకలలో తొలిచూలు దాని బొచ్చు కత్తిరింపకూడదు. 20 యెహోవా యేర్పరచుకొను
స్థలమున నీవును నీ యింటివారును నీ దేవుడైన యెహోవా సన్నిధిని ప్రతి సంవత్సరము దానిని తినవలెను. 21 దానిలో లోపము,
అనగా దానికి కుంటితనమైనను గ్రుడ్డితనమైనను మరి ఏ లోపమైనను ఉండినయెడల నీ దేవుడైన యెహోవాకు దాని అర్పింపకూడదు.
22 జింకను దుప్పిని తినునట్లు నీ పురములలో పవిత్రాపవిత్రులు దాని తినవచ్చును. వాటి రక్తమును మాత్రము నీవు తినకూడదు.
నీళ్లవలె భూమిమీద దాని పారబోయవలెను.

***Respecting the firstlings of cattle.*** 15:19 All the firstling males that come of thy herd and of thy flock thou shalt sanctify unto the LORD thy God: thou shalt do no work with the firstling of thy bullock, nor shear the firstling of thy sheep. 15:20 Thou shalt eat *it* before the LORD thy God year by year in the place which the LORD shall choose, thou and thy household. 15:21 And if there be *any* blemish therein, *as if it be* lame, or blind, *or have* any ill blemish, thou shalt not sacrifice it unto the LORD thy God. 15:22 Thou shalt eat it within thy gates: the unclean and the clean *person shall eat it* alike, as the roebuck, and as the hart. 15:23 Only thou shalt not eat the blood thereof; thou shalt pour it upon the ground as water.